# BVRIT HYDERABAD College of Engineering for Women

## 2nd Alumni Meet Celebrations on 23.12.2017

## ఘనంగా బీబీఆర్ఐటీ మహిళా పూర్వ విద్యార్థుల సమ్మేళనం










బాచుపల్లి, మేజర్‌న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ సునీత పాల్గొని మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి 200 మంది విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం హర్షణీయమన్నారు. వారు కళాశాలలో తమ అనుభవాలను, ఉద్యోగంలో ఉపయోగపడే సందర్భమును తమ జూనియర్స్‌తో పంచుకున్నారు. అనంతరం తమ ఉద్యోగంలో ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తమ విద్యార్థినులు దేశ విదేశాలలో ప్రముఖ హోదాలో ఉండటం తమకు ఆనందంగా ఉందని కళాశాల చైర్మెన్ కెవి విష్ణురాజు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.


సూర్య Mon, 25 December 2017
epaper.suryaa.com//c/25031836


## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**హైదరాబాద్, డిసెంబర్ 24 ప్రభాతవార్త** : బాచుపల్లి గ్రామంలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసమ్మేళనంలో సుమారు 200మంది విద్యార్థినిలు పాల్గొని వారు కళాశాలలోని తమ అనుభవాలను, ఉద్యోగంలో అవి ఉపయోగపడే సందర్భమును జూనియర్ విద్యార్థులతో కలిసి పంచుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్మన్ విష్ణురాజు బహుమతులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినిలు ప్రదర్శించిన ఆటపాటలు అందరిని అలరించాయి. అనంతరం చైర్మన్ కేవీ విష్ణురాజు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ద్వారా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడమే కాకుండా విద్యార్థులు తమ అనుభవాలను ఒకరికొకరు పంచుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కేవీఎస్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో బివీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న చైర్మన్ కేవీ విష్ణురాజు తదితరులు







హైదరాబాద్ వార్త Mon, 25 December 2017
epaper.vaartha.com//c/25032144